గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు — దక్కను

టెలిగ్రాం GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామసంవత్సర ఫాల్గుణ బ॥ ౧౪ బుధవారము 18-3-31 } సంచిక ౭౩

తాతపెండ్లి

వాడికి ముసలితనము
లైతే దానిచింత
మఱియుండింటా!



గాంధీమహాత్ముని సంచారము

గుజరాతు సంచారము పూర్తిచేసి బొంబాయి చేరిరి.

బోర్సదు.

గాంధీ మహాత్ముడు, సర్దారు వల్లభభాయి పటేలు, మహాదేవ దేశాయి, ప్యారేలాలు గారల తో ౧౨ వ తేదినాడు ఇచటికిచేరిరి. గతసంవత్సరమీనాడే మహాత్ముడు దండిదాడికొఱకు అహమదాబాదునుండి వెడలిరి, గాంధీ, పటేలుగారలు వచ్చెదరని ప్రజలెన్నియో స్థలములలో గుమిగూడి యుండిరి. మహాత్ముడు రైతులకు దిగువ సందేశము నొసగిరి:—

"పరిపాలనా విధానమునకు వ్యతిరేకముగా బరోడానుండి వెడలిన మీరు మీమీ గ్రామములకు వెళ్లుడు. భూమ్యాదాయపు పన్ను చెల్లించుడు.

ఈసందేశమును వీరు రైతులందరికిని వినిపించిరి. మహాత్ముడు బోర్సదులో మూడు గంటల కాలము నివసించెను. కాంగ్రెసు సభ్యులతో భూములజప్తుచేయుట మొదలగు విషయములపై ముచ్చటించెను. తదుపరి బహిరంగ సభలో నుపన్యసించెను. వీరిచటినుండి మోటారుబండిలో బోర్సదుతాలూకాలో చేరినరాసు గ్రామమునకు వెళ్లిరి.

నవసారి.

గాంధీ మహాత్ముడు, సర్దారు వల్లభభాయి పటేలు ౧౫ వ తేదినాటి యుదయము రైలులో ఇచటికిచేరిరి. ఇచటగాంధిగారిని జూచుటకు చాలమంది ప్రజలువచ్చిరి. గాంధీగారును, పటేలుగారును వెంటనే మోటారుద్వార కరాడికివెళ్లిరి. గతసంవత్సరము మహాత్ముడిచటనే అరెస్టుచేయబడెను. గాంధీగారు ప్రజలకు ఒడంబడిక షరతులు తెలుపుచు తమనిర్బంధము తదుపరిగూడ ఉద్యమమును కొనసాగించి గుజరాతు ప్రపంచములో విఖ్యాతిమొనరించినందున ప్రశంసించి ముందు ఒడంబడిక షరతులపై నడువవలయునని తెలిపిరి.

గాంధీగారు కరాడిసభ ముగిసిన పిదప నవసారికి విచ్చేసిరి. నవసారి బరోడా సంస్థానములో గలదు. ఇచటివర్తకులు వీరికి సన్మానపత్ర మర్పించిరి. గాంధీగారు సన్మానపత్రమునకు ప్రత్యుత్తరమొసగుచు వర్తకులింకను విదేశవస్త్ర వ్యాపారమునందు మగ్నులై యున్నందున తాము రూపాయాల సంచులను గైకొనజాలమనియు. కాని వారు ఒసగిన రూపాయాలను గైకొనక వారినిచిన్నతనము పరిచినట్లే విదేశవస్త్ర వ్యాపారము మానువరకు వారొసగిన ద్రవ్యమును వాడమని నుడివిరి

కరా!

ఖ్వాడిలో గాంధీ రిట్లుపన్యసించిరి:—

విమోచన శాసనోల్లంఘనము పై యున్నను జాతీయోద్యమమును సాగించవలయును. ఇది ఆరు నెలలు సాగినచో స్వరాజ్యము లభింపవచ్చును, భూమిపన్ను చెల్లింప జాలువారు చెల్లింపవలయును. ఒకవేళ పూర్వము వలె యుద్ధము ప్రారంభమునకున్న సమయమునన్నమాయిన భూమిపన్ను నొసగక యుండవచ్చును. పైనులోపటి పోవు సభ్రాసాయముతో ఉప్పును చేయ కూడదు. సముద్రతీర ప్రదేశములందుగల

మ్యూజియం ప్రారంభోత్సవము

నిజాం ప్రభువు గారు ప్రారంభోత్సవమును సలిపిరి.

పురోద్యానవనములో గతశుక్రవారము నాటి సాయంత్రము ఐదుగంటలకు మహాఘనతవహించిన శ్రీనిజాం ప్రభువుగారు మ్యూజియం ప్రారంభోత్సవమును సలిపిరి. ప్రదర్శనశాల కంపౌండు లో షామియానా వేయబడెను. ప్రదర్శనశాలయు దీపాలచే నలంకరింపబడెను. ౪-౩౦ గంటల నుండే ఉమ్రావులు, ఉన్నతోద్యోగులు రాదొడగిరి, పోలీసువారు సక్రమ ప్రయత్నము లొనర్చుచుండిరి. ౪-౫౫ నిముషములకు సరిగా ప్రభువుగారు పుత్రరత్నములతో విచ్చేసిరి. ప్రదర్శనశాల ప్రధాన ద్వారమునొద్ద నవాబు అక్బరు యార్జంగు, గులాం యజ్దాని, రాజాబహదురు వేంకటరామారెడ్డి ఓ. బి. యి., ఎస్. ఎల్. రెడ్డి ఎం., ఏ. బారిష్టరు అట్లాగారు ప్రభువుగారికి స్వాగతమొసంగిరి. కొంతతడవు పిదప యువరాజ సోదరులగు నవాబు ఆజంజా బహదురు మొ అజ్జంజా బహదురులును, ప్రభువుగారి సోదరులగు నవాబు బసాలతుజా బహదురు నవాబు సలాబతుజా బహదురులును విచ్చేసిరి. మహారాజా బహదురు, ఇతర ఉన్నతాధికారులును, జాగీర్దారులును. వచ్చిరి.

ప్రభువుగారు కూర్చొనిన పిమ్మట, పోలీసు విద్యా, అర్థశాఖల కార్యదర్శులగు నవాబు అక్బరు యార్జంగు బహదురు ప్రభువుగారికి సన్మాన పత్ర మర్పించిరి అందిట్లుగలదు:—

మహాఘనత వహించిన శ్రీ నిజాం ప్రభువు గారు నేటి సమావేశమునకు విచ్చేసి ఈశాఖకు కలిగించిన గౌరవమునకు ఏతత్సాధి

జనులు ఉప్పు చేసికొనవచ్చును. కోరినచో పవిత్ర వస్తువుల క్రయ విక్రయము లొనర్చుకొనవచ్చును. కాని దూరప్రదేశములవారి కమ్మకూడదు. ప్రజాసామాన్యమునకు రాజకీయాధికారములు లభించిన పిమ్మట ఉప్పును తయారు చేసికొనవచ్చును. సారాయి, కల్లు దుకాణములయొద్దను, విదేశవస్త్ర దుకాణములయొద్దను శాంతియుతమయిన పికెటింగు చేయవలయును. మత్తుపదార్థముల వాడెడియిండ్లకేగి వారిని విసర్జించుటకై ప్రబోధమొనర్చవలయును. పంచాయితి సంఘములేర్పరచి పురవారి శుద్ధ్యము మొదలుకొని పోలీసువరకు అన్ని యేర్పాటులను చేయవలయును. అన్నిగ్రామములందీ ఏర్పాటుజరిగిన స్వరాజ్యము సిద్ధించుట సులభమగును.

బొంబాయి

గాంధీ మహాత్ముడును, సర్దారు వల్లభభాయి పటేలుగారును ౧౭ వ తేదినాటి ఉదయము గుజరాతు సంచారము పూర్తిచేసి సూరతు నుండి ఇచటికి విచ్చేసిరి. బొంబాయి సెంట్రలు స్టేషనులో వీరికి స్వాగతమొసగుటకు జనులువచ్చిరి. కాని వీరు దాదరు స్టేషనులో దిగి మోటారు ద్వార గామదేవికి వెళ్లిరి. ఈసంగతి తెలియుటతోనే జనులు నిరాశను జెందిరి. కాని సర్దారు పటేలుగారు సెంట్రలుస్టేషనులోనే దిగుటచే వీరికి స్వాగతమొసగిరి.

—

కారులందఱును తమ కృతజ్ఞతను వెల్లడించుచున్నారు. తమ పరిపాలనయందు దేశమునందు జరిగిన విద్య, కళలు మున్నగువానిలో కలిగిన అభివృద్ధి దేశ చరిత్రయందే గాక ప్రపంచ చరిత్రయందు కూడ వ్రాయదగినది. నిజాం రాష్ట్రమునందలి రాజవంశీయులకును, ఉమ్రావులకును, విచిత్ర వస్తువులును, సేకరించుట కభిరుచి చాలకాలమునుండి గలదు. ప్రభువుగారి భవనములలోను ఇతరులయొక్క కొన్ని దేవిడీలయందు నున్న విచిత్ర వస్తువులు ప్రపంచములో దొరుకుటరుదని శాస్త్రజ్ఞుల అభిప్రాయము.

౧౩౩౧ హిజ్రి (౧౯౧౩ క్రీ. శ.) లో పురోద్యాన వనమునందు కొన్ని భవనములు పూర్తియైన పిమ్మట దీనియొక్క కొన్ని భాగములలో కీ. శే. నవాబు మీరు మహిబూబలీఖాన్ బహదురు గారి మత్రాక్ సామానుల ప్రదర్శించుటకై ప్రత్యేకించవలయునని తాము ఫర్మాను జారీ చేసితిరి. అటుపిమ్మట నిజాంరాష్ట్రములోని పరిశ్రమల ప్రదర్శించుటకు గాను ఆజ్ఞాపించితిరి. నేడు సమావేశమైన నీ భవనమును, శ్రీ వారు లలిత కళలు పోషించుచున్నారనుటకు తార్కాణముగ నున్నది

మ్యూజియం కొన్ని రోజులలో పూర్తియగునది కాదు. ఇది పూర్తియగుటకు ప్రాచీన నాగరికతయు, సభ్యతయు, అవసరములు. మన ఉమ్రావులు తమవద్ద నున్న వస్తువులనొసగిన కొన్ని శాఖలలో మన ప్రదర్శనము సాటిలేనిది కాగలదు.

ఈ మ్యూజియం దినదినాభివృద్ధి నొందుగాక! దీనినుండి స్వదేశీయులే గాక ప్రపంచ వాసులును లాభము నొందెదరుగాక! మహా ఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారిని, పుత్రపుత్రీ కారత్నములకును పరమేశ్వరుడు ఆయురారోగ్య ఐశ్వర్యములు నొసంగుగాక!

ఈ సన్మాన పత్రము పెట్టె (కాస్కెటు) లోనుంచి ప్రభువుగారికి సమర్పించిన పిమ్మట మహారాజా బహదురుగారు మ్యూజియమును తెరచుటకై నిజాంప్రభు వరేణ్యులను విన్నవించిరి. శ్రీవారు మ్యూజియమును తెరచిరి.

శ్రీ నిజాం ప్రభువుగారు అభినందన పత్రమునకు జవాబుగ ఇట్లు సెలవిచ్చిరి:—

నేను నాకు హైదరాబాదు మ్యూజియం ప్రారంభించుటచే సంతోషము కలిగినది. ఇదిముందు అభివృద్ధి జెందుచుండునని నమ్మెదను. హైదరాబాదునందలి చరిత్రాంశములలో ఇదికూడ పరిగణింపఁడగలదు, దీనిస్మారకార్థము నేను నాయొక్క చిత్తరువులను (Paintings) నొసగనున్నాను. ఇంతియేకాక ఒక పూర్వపు వద్ధతిగడియారముకూడ నిచ్చెదను. ఇది సరియైన వేళ చూపుచు డగలదు.

అనంతరము శ్రీవారు పుత్ర, పుత్రీ కారత్నములతో ప్రదర్శిత వస్తువుల వీక్షించలోనికేగిరి. అంతయు దర్శించిన తరువాత బంగళాపై తేనీరు పుచ్చుకొనిరి. ఆరుగంటలవేళ శ్రీవారు వెడలిపోయిరి. అటుతరువాత మ్యూజియములోనికి ప్రవేశించుట కందరికి అనుమతి నొసగబడెను.

—

సూచన

ఉగాది పండుగవలన శనివారమునాడు పత్రిక వెలువడదు

సంపాదకుడు

గోలకొండపత్రిక

ప్రమోదూతనామ సం॥ర ఫాల్గుణ బ॥ ౧౮

బుధవారము

వితంతూద్వాహ శాసనము

ద్వితీయాంధ్ర మహాసభలో వితంతూద్వాహ శాసనమును గురించి ఈ క్రింది విధమున తీర్మానము గావింపబడెను:—

"గత సంవత్సరము అంగీకరింపబడిన తీర్మానమును బలపరచుచు ప్రస్తుతము ప్రభుత్వము వారి యాలోచనలో నున్న పండిత కేశవరావుగారి వితంతూద్వాహ చిత్తు శాసనము అత్యంత శీఘ్రముగా శాసన రూపమున అమలులో పెట్టుటకై శాసన నిర్మాణ సభవారిని ఈ మహాసభవారు కోరుచున్నారు."

ప్రథమ మహాసభలో నిట్టి తీర్మానమే యంగీకరింపబడియుండెను. అయితే యా తీర్మానమునకును నా తీర్మానమునకును భేదము కలదు. ఆ తీర్మానమును దేశభక్త వామన నాయకుగారు ప్రతిపాదించి సమర్థించి సభవారియు నా వేళ మన మంచి అత్యధిక సంఖ్యాకులచే నంగీకారము పొందించియుండిరి. ఆ తీర్మానము నాయకుగారి నాయకత్వమున బొంబాయి గాంధము నొందుచుండినను వారి ప్రతికూలత్వమును బొండ గాంధము నొందు బొందినది. ద్వితీయ సభా తీర్మానము వాద్యగ్రస్తమై యుండెను. కాని యీ తీర్మానము నిర్వివాదాంశమై యున్నది. ఈ మహాసభలో నీ తీర్మానమునకు ప్రతికూలముగా నొకరిద్దరు తప్ప తక్కిన సభ్యులందరును అనుకూలముగ తమ సమ్మతి దెలిపిరి

వితంతూ వివాహము శాస్త్రదూష్యము కాదనియు, వితంతువులు నేటి కాలపు పరిస్థితుల ననుసరించి పెండ్లి చేసికొనినవారి యాస్తికి వారి సంతతివారు అధికారులుగా నుండనివ్వుట న్యాయమనియు నీ ప్రతిజ్ఞా మూలమున పలువురు పలుమారు అభిప్రాయ మిచ్చియుండుటచే మరల యీ సంగతిని చర్చించుట చర్విత చర్వణముగా నుండును.

... కారణములచే నేమి విన్నవించుట శాస్త్ర ... హైదరాబాదు శాసన సభ ... చర్చించుచున్నారు. ... ప్రముఖులగు వారి ... వివాహము చేసెనో, బలవంతము చేసెనో, మోసము చేసెనో జనులు సందేహములు. అంగుష్ఠ ముద్రలు చేసిన మహాజన పత్రములో వ్యక్తీకరించినను ... సభలో అనుకూల ప్రతికూల వాదములు సమానముగా ... అందు ప్రాధాన్యమును ... అభిప్రాయము లిచ్చిన దాని విలువ విశేషముగా నుండును.

... మహాసభ అట్టిదే. అందు అన్ని ... ప్రతినిధులు వచ్చియుండిరి. అట్టియ

తాక సుమారు రెండువేలకన్న హెచ్చుగా ప్రతినిధులు కూడియుండిరి అందరిలో నిద్దరే యా తీర్మానమునకు ప్రతికూలమనిన నగరమందేకాక జిల్లాలలో సహితము జనులెంత యభిమానముతో వితంతూ సమస్యపై తమ సానుభూతిని చూపుచున్నారో వెల్లడి యయ్యెను

ప్రభుత్వము వారు త్వరలో యనవేల తత్ఫలితము యా శాసనమును గావింతురని నమ్ముచున్నాము. ఏ కొలదిమందియో పూర్వాచారపరాయణులు "సనాతనధర్మ"లమని నేతిబీరకాయవంటి పెద్దపేరు పెట్టుకొని గడబిడలు చేయుచుండిన తాటియాకు చప్పుడునకు కుందేలురీతి ప్రభుత్వమువారు బెదర బోవుచున్నారా యేమి?

అట్టి భీతి మా ప్రభుత్వమువారి కేమియు నవసరము లేదు. నగరమందేమి, జిల్లాలందేమి, మహాసభలందేమి యెంతటను అత్యధిక సంఖ్యాకులు వితంతూ వివాహ శాసనమును తీవ్రముగా గోరుచున్నారు. కావున యిప్పటికే ౭౫ ఏండ్ల అలస్యమున కోర్చిన ప్రజలు ఇంక సోమరి తనమును నోర్చరు అని విన్నవించుచున్నాము.

మ్యూజియం ప్రారంభోత్సవము.

గతశుక్రవారము నాటి సాయంత్రము మహా ఘనతవహించిన శ్రీనిజాంప్రభువుగారు పురోద్యానములో మ్యూజియం ప్రారంభోత్సవము నొనరించిరి. ఇట్టిసమయమునందే అర్థశాఖా మంత్రులగు నవాబు అక్బరు యార్జంగు బహాదురు శ్రీనిజాం ప్రభువుగారికి సన్మాన పత్రము ఆర్థశాఖోద్యోగుల పక్షమున సమర్పించిరి.

ప్రపంచమునందన్ని పట్టణములందును మ్యూజియము లుప్పకయుండును. కాని మనరాజ్యమునందిది లేక చాలకొరతగా నుండెను. అట్టి లోటు మనరాజుగారి కాలములో తీరిపోవుటయు ... యాగ్య ... మన వచ్చును. అర్థశాఖా మంత్రులు తమ సన్మాన పత్రములో నుడివినట్లు మ్యూజియం పరిపూర్తి కొద్ది దినములలో జరుగునట్టిదికాదు. ధనవ్యయములచే సంపూర్తి చెందునట్టిదియు కాదు. ప్రాచీన చిత్రవిచిత్ర వస్తువులే దీనిని సంపూర్ణదశకు గొని తెచ్చును. అట్టిసౌభాగ్యము నిజాముదేశమునకును, నిజాం రాష్ట్రీయులకును గలదు. మనరాష్ట్రపు నవాబుల యొద్దను, ఉమ్రావులయొద్దను అపూర్వవస్తువులెన్నియో గలవు. అవి మ్యూజియంవారి వశపరచి దేశీయులకు తమపూర్వుల నాగరికతను పూర్వపు ఔన్నత్యమును చాటుటకై తోడ్పడెదరని గాఢ విశ్వాసము గలదు. ఇందుకు ప్రభువుగారే ... మార్గదర్శకులైరి.

మన ప్రభుత్వము వారీ మ్యూజియమును త్వరలో నభివృద్ధికి దెచ్చెదరనుటకు వీరపుశ్రద్ధతో అధిక వ్యయమును భరించి కాపాడుచున్న అజంటా ఎల్లోరా గుహాలే తార్కాణములు. అయినను మేము లోగడ సూచించినట్లు ప్రాచీన శిల్పమును, చరిత్రాంశములను కాపాడుటకు వారు చేయవలసిన కార్యము చాల కలదు. మేమీ మ్యూజియము అభివృద్ధిని యాశించుచు ప్రభువుగారు వాక్రుచ్చిన అభివృద్ధి సూచక వాక్యములు భగవంతుడు సార్థక పరచుగాతయని గోరుచున్నాము

విధవావివాహ సహాయక సభ, మద్రాసు.

దురదృష్టవంతులగు వితంతువుల జీవితము సౌభాగ్యవంతముగ జేయుటకు ఒక ప్రచండ సంస్థ లాహోరునందు స్థాపితమై పరమోపకార కార్యమొనర్చుచున్నది దానికిశాఖలుగ పలుప్రదేశములందును సంస్థలు స్థాపితమైనవి. మద్రాసు శాఖయొక్క నాల్గవ వార్షిక నివేదనము (౧౯౩౦ సం॥ రము) ఇప్పుడుమాకు చేరినది.

ఈసంస్థ 25 గురితో ప్రారంభింపబడినది. ఇప్పుడు దీనియందు 217 గురు ఉన్నారనిన ఈ సంస్థయొక్క పరమప్రయోజనము వెల్లడికాగలదు. ఈ సభపక్షమున తెలుగు అరవము, ఇంగ్లీషుభాషలయందు కరపత్రములు ప్రకటించియు, ప్రతిని ధులు బాల వితంతువుల సంరక్షకులతో ముచ్చటించియు సభా దర్శములకు ప్రచారము జరుగుచున్నది. సంవత్సర మధ్యమున 565 గురు ప్రముఖులు సభను వీక్షించియుండుట గమనీయవిషయము. నివేదిక సంవత్సరమున 22 వివాహములు జరిగినవి ఇవి ఈసభయొక్క ప్రచారము మూలకముగ జరిగినను సభవారికి తెలియని మరికొన్ని వివాహములు గలవు.

లాహోరు సంస్థవారు మద్రాసుసభకు నెలకు 100 రూప్యములు సహాయముచేయుచున్నారు. సభాభిమానులు సంవత్సరమునకు ఒక రూపాయి చందా నీయవలయును. మద్రాసు సభకు మద్రాసు రాజధానిలో వివిధ ప్రదేశములందు ఉపశాఖలు గలవు హైదరాబాదు సంవత్సరోత్సవమునకు ... మూడు రూప్యములు గలదని యీనివేదిక వలన దెలియుచున్నది. ఇది మాకు క్రొత్తసమాచారము. హైదరాబాదు శాఖ ఎట్టి పనిచేయుచున్నదో ప్రజలు తెలిసికొనుట యావశ్యకము.

ఈసభకు మొత్తము ఆదాయము 1197-0-6 లు వ్యయము 1054-2-0 లు. నిలువ సంవత్సరాంతమున రు 612-7-9 లు. ఈసభకున్యాయమూర్తి ఎం వేంకట సుబ్బారావుగారు(మద్రాసు) అధ్యక్షులుగా నున్నారు.

ఇట్టి సంస్థ ఇచట యుండుట ఎంతయో అవసరముగలదు. వితంతూద్వాహ శాసనమిచట శాసన సభవారి ఆలోచన యందున్నని కాలములో ఈ సంస్థ పక్షమున ... ప్రచారము సలిపియుండిన యెంతయో లాభకారియై యుండెడిది. అయినను ముందైననిట్టిసభ ఇచట నెలకొల్పి వివాహములు చేసికొన నిచ్చగించు వితంతువులకు సహాయము నొసగవలయును. ఈ విషయములో సంఘసంస్కారిప్రియులాలోచించి కార్యాచరణమునకై గడంగెదరు గాక!

యువరాజుల ప్రయాణము

సోమవారమునాడు యువరాజగు ఆజంజా బహాదురును, వారి సోదరులగు మొఅజ్జంజా బహాదురును, యూరోపుయాత్ర గావించుటకు బొంబాయికివెడలిరి. సిరరాష్ట్ర ప్రభువులలో విదేశముల యాత్రకేగి యిట్టి రాజ్యాంగ విద్యాశిక్షణము పొందియున్నారు. ... లో వీరే ప్రథములని చెప్పవచ్చును. వీరు విశ్వయాత్రనుముగించి స్వదేశమునకు వచ్చు సందర్భమున పుణ్యప్రదేశములనుగూడ వీక్షించెదరు. అట్టివీరు తమ యాత్రను సుఖముగా గావించి రాజకీయ విషయములందు నిరుపమాన ప్రజ్ఞ నార్జించి స్వదేశమునకు క్షేమముగావచ్చెదురుగాక యని గోరుచున్నాము.

నదికాదనియు, ధర్మశాస్త్రములు పునర్వివాహము నును నిషేధించి నను కాలను ననుసరించి వితంతువులు అక్రమజీవనము గడుపుటకన్న వివాహము జేసికొనుటయే మేలని తమయభిప్రాయము నియు, శాసనప్రభుత్వము వారు శాసనముచేయరాదనియు, హైద్రాబాదు శాసనసభ వారికి హిందూ ధర్మశాస్త్రములు తెలియవనియు, కనుక వారిట్టి చట్టము నంగీకరించుట తప్పనియు, గంభీరోపన్యాసము గావించిరి.

నాయకుగారి అభిప్రాయము లెవ్వరైన నామోదించెదరాయని అధ్యక్షులు ప్రశ్నించిరి కాని యెవరును ముందుకురాను లేదు.

తరువాత పండిత కేశవరావు నాయకుగారికి జవాబొసగుచు తమచిత్తు శాసనము యొక్క యుద్దేశము వితంతువు లందఱిని వివాహమాడుటకై నిర్బంధించుట గాదనియు, పునర్వివాహము చేసికొనగోరు వారికే అట్టి అవకాశము నొసగుటయనియు నాయకుగారు శాస్త్రములు పునర్వివాహమును సమ్మతించుట లేదని తెలిపిన విషయము నిరాధారమనియు ఎందరో ముక్కుపచ్చలారని వితంతువులు గలరనియు, వారికి వివాహమైనదే ఎరుక లేదనియు తెలిపి వితంతూద్వాహ చిత్తు శాసనమును వివరించిరి. ఇట్టి శాసనము బ్రిటిషు ఇండియాలో ౭౫ సంవత్సరములకు పూర్వమే అంగీకరింపబడినదని సూచించిరి.

అనంతరము సాధక సిద్ధాంతానంద (బాజి కృష్ణారావు బి. ఎ. బి, ఎల్) గారు తీర్మానము నామోదించుచు తమవంటి మహారాష్ట్రునికి ఆంధ్ర మహాసభలో తీర్మాన మామోదించుటకై అవకాశ మిచ్చినందులకు తమ కృతజ్ఞతను తెలిపిరి. తాము చాల కాలము క్రిందటనే ఆంధ్రవితంతువును వివాహ మాడితిమనియు, తాము ఆంధ్రదేశమున కల్లుండ్లమనియు (హార్షధ్వానములు) సెలవిచ్చిరి. హిందూ వితంతువుల హేయమగు జీవనమునుండి రక్షించుటకు కేశవరావుగారు ప్రవేశపెట్టిన చిత్తుశాసన మవసరమని సూచించిరి. నారాయణ రావు వకీలు, పులిగిళ్ల అజయ్య గుప్త, గార్లుకూడ దీనిని నామోదించిరి.

అటు తరువాత అధ్యక్షులు ఈ తీర్మానముపై సమ్మతులు గైకొనిరి నాయకుగారి ప్రతిపాదన కొరకే ఆమోదించుచున్నట్లు తేలెను. దీనిపై నాయకుగారు ప్రతినిధులకు సమ్మతి నొసగు పద్ధతి తెలియదనియు, కొందరు తమ రెండు చేతులు లేవనెత్తిరనియు, హైదరాబాదులో ఇట్టి సభ జరిగి యుండిన ఇట్లు కాకుండెడిదనియు, ఆక్షేపించిరి. అధ్యక్షులీ తీర్మానము అత్యధిక సంఖ్యాకులచే ఆమోదింప బడినదని ప్రకటించుచు మహాసభవారు దీని అంగీకరించుట ప్రశంసనీయమైన విషయమని సెలవిచ్చిరి.

అంతటితో రెండవ దివసము కార్యక్రమము పూర్తి యయ్యెను.

మూడవదిన కార్యక్రమము

వివిధ తీర్మానములామోదింపబడెను

ధర్మవ్రత్తి ౭౫ తేది యుదయము, విషయనిర్ణయ సభ ... ఆ సమయముననే నగరమందిర ... ఆంధ్రులును, ఇతరులును దేవరకొండ కోట ... చూచుటకై వెడలిరి.

నాయంత్రము ౨-౩౦ గంటలకు మహాసభ ప్రారంభమయ్యెను. కొమ్మలగడ్డ హనుమంతరెడ్డి గారు ... జెండా ఆరోహణము సందర్భమున కొన్ని పద్యములను జదివిరి. ... గ్రంథాలయోద్యమమునకు సంబంధించిన మొదటి తీర్మానమును ఎ. బి. నర్సారెడ్డి గారు ప్రతిపాదించిరి. ప్రస్తుతము ... నిజాం ... ప్రభువు సభ ...

బించుటకు గ్రంథాలయము లే ముఖ్యమనియు పట్టి సార్వత్రిక నిలయములు లేనందువలనే భారతదేశమునందు విద్యాభివృద్ధి కలుగుటలేదని హారాగుకమిటీవారు సూచించిరనియు పాశ్చాత్యదేశములలో రైల్వేప్రయాణీకులకు కూడ గ్రంథములను పరిచారక మిచ్చుటకై ఏర్పాట్లు కలవనియు బరోడా మహారాజా గారు తమ రాష్ట్రమున గ్రంథాలయోద్యమము వ్యాపింపజేయుటకు చాల ప్రయత్నము చేసినారనియు, కొన్ని ఇచట అనేకొయితు గ్రంథాలయములకు అవసరము గలదనియు పోలీసువారు రాష్ట్రలో హ సంఘముల తెలంగాణ యోగ్యతకే ... కనుక ప్రభుత్వము ... ఈ అభిప్రాయమును ... ఈ యుద్యమమునకు తగిన సహాయము చేయవలయుననియు, కోరిరి.

భాస్కరరావు గారీ తీర్మానమును నామోదించుచు నిజాం రాష్ట్రములో దేశభాషలకు తగిన ప్రోత్సాహ మొసగబడుటలేదనియు గ్రంథాలయోద్యమమును వ్యాపింపజేయు ప్రచారకులు కూడ లేరనియు, నుడివిరి బరోడాలో ఎట్లు గ్రంథాలయోద్యమము సాగుచున్నదో, అచట దేశభాషలకెట్టి ప్రాముఖ్యత నొసగబడుచున్నదో వివరించిరి. నిజాం రాష్ట్రము స్వదేశ సంస్థానములలో నాయకమణి యను నామము సార్థకపరచుటకు విద్యాభివృద్ధికిని, గ్రంథాలయోద్యమమునకును, ప్రభుత్వమువారు పూనుకొనవలయుననియు, సూచించిరి. ఈ తీర్మాన మేకగ్రీవముగ నామోదింపబడెను.

అటుతరువాత ఆర్. నారాయణరెడ్డి గారు ఖద్దరు ధారణ, స్వదేశ వస్తువులను వాడవలయునను తీర్మానమును, కూడి వటి హనుమంతరావు పంతులుగారు చారిత్రక పరిశోధనమునకు సంబంధించిన ౧౫ వ తీర్మానమును ప్రతిపాదించిరి. ఇవి ఏకగ్రీవముగ నామోదింపబడెను. మిగత తీర్మానములు కూడ క్రమపద్ధతులపై ప్రతిపాదింపబడి, అందరిచే అంగీకరింపబడెను, అధ్యక్షులు, ప్రతినిధులు, ప్రముఖులు, మున్నగువారికి కృతజ్ఞతాభివందనములు సమర్పింపబడెను. జయజయ ధ్వానముల మధ్య ద్వితీయ ఆంధ్ర మహాసభ నాటిరాత్రి సమాప్తమయ్యెను.

తిక్కన సోమయాజి వర్ధంతి

శ్రీకృష్ణదేవరాయల ఆంధ్ర భాషానిలయ పక్షమున నిలయ మందిరమున 17-3, 1931 మంగళవారము సాయంకాలము 6 గంటలకు తిక్కన సోమయాజి వర్ధంతిసభ సమావేశమయ్యెను. శ్రీయుత ఎం. రామారావు ఎం. ఏ. గారు అధ్యక్షత వహించిరి.

ముఖ్యోపన్యాసకులగు శ్రీయుత జి. భాస్కర రామచంద్ర రావు బి. ఎ. గారు తిక్కనకవి భారత భాగమును గూర్చి విపులముగా నుపన్యసించిరి. ఆయా ఘట్టముల యందలి రచనలనుజూపి పదముల కూర్పును, భావ ప్రకటనమును, కథాగమనికను వివరించి శ్రోతల నానందింపచేసిరి. ఆంధ్రవాఙ్మయమునందు ఆంధ్ర భారతము యొక్క ప్రధాన స్థానమును నిరూపించి ఆంధ్ర భాషాభిమానులను భారతగ్రంథ పఠనమునకు ప్రోత్సహించిరి.

సభవారి కోరికపై శ్రీయుత సురవరము ప్రతాప రెడ్డిగారు మాటాడిరి. ప్రతాప రెడ్డిగారు తిక్కన సోమయాజి కవియు, పండితుడునునై "వీర" బిరుదమునకు ఎట్లు తగియున్నాడో వివరించిరి. మరియు కొన్ని ఘట్టములను వివరించి స్వారస్యమును తేటపరచిరి.

అధ్యక్షులవారు సభను ముగించుచు తిక్కన కాలనిర్ణయములను గూర్చి చాలసేపు మాటాడిరి. ముఖ్యముగా గాదె నరసింగ రావుగారనువారు తిక్కన కాలమును గూర్చిచేసిన చర్చను సహేతుకముగ ఖండించిరి. శ్రీ రామారావుగారి యుపసంహారోపన్యాసము తిక్కన సమకాలికములై ఆంధ్ర దేశమునందును, దక్షిణాపథమునందును వెలసియున్న రాజులు, మంత్రులు, మతము మున్నగు అనేక చరిత్రాంశములతో నొప్పారుచుండెను.

నిలయపు కార్యదర్శి అధ్యక్షులకును, వక్తలకును, సభాసదులకు వందనములు సమర్పించిరి.

యువరాజుల యూరోపుఖండ యాత్ర

లోగ ప్రకటింపబడినట్లు యువరాజులగు నబు అజంజా బహాదురు వారి సోదరులగు నవాబు మొఅజ్జంజా బహాదురు సోమవారమునాడు సాయంత్రము బొంబాయికి బయలుదేరిరి. ఆబిడ్సు నుండి స్టేషను వరకు రెండు బాజులకును యువరాజుల వీక్షింపుటకు నిలచి యుండిరి. పోలీసువారు 3 గంటలనుండి బందోబస్తు చేయుచుండిరి. స్టేషను ప్రవేశ ద్వారమువద్ద బాలభటులు తమ ధ్వజములను పట్టి నిలబడి యుండిరి ప్రత్యేకముగ ఆజ్ఞాపత్రమున్న వారిని స్టేషనులోనికి విడుచుచుండిరి. స్టేషను ద్వారము నుండి ప్లాటుఫారమువరకు ఫరుషు చేయబడియుండెను. స్టేషను కమానులు గోడలు మొదలగునవి పతాకములతోను, పచ్చని తోరణములతోను అలంకరింపబడెను. ప్లాటుఫారంపైన కుడిప్రక్కను కుడిపైపు గ్రాంతులచే కట్టి పత్రికలు నిలుచుటకై ఏర్పాట్లు చేసియుండిరి. నాలుగు గంటలవరకు మహారాజా బహాదురు మొదలుకొని సర్వ నవాబులు, రాజాలు, ఉన్నతోద్యోగులు, ఇతర ప్రముఖులును వచ్చిచేరిరి.

ఐదు గంటలకు స్పెషల్ ట్రెయిను ప్లాటుఫారం వద్దకు తేబడెను. సుమారు ౫.౧౫ గంటలకు ప్రభువుగారును వారి కుమారులగు నవాబు అజంజా బహాదురు నవాబు మొఅజ్జంజా బహాదురును ప్రవేశద్వారము వద్ద మోటారునుండి దిగిరి. బాలభటులు పతాకముల నెత్తి వందనము లాచరించిరి. ప్లాటుఫారంపైకి శ్రీ ఘనతవహించిన ప్రభువుగారు తమ పుత్రులను, పుత్రికలను వెంటగొని ప్రవేశించిరి. బిగులన్ బిగులూదెను. ప్రముఖులందరును తమ రాజభక్తి వెలిబుచ్చుచు సలాములుచేసిరి, ప్రముఖులు కరస్పర్శములుచేసిరి. దీవెనల నొసంగువారు దీవనలనిచ్చిరి ప్రభువుగారి రాణివాసులుకూడ మోటారులో స్టేషనులోకి వచ్చియుండిరి. యువరాజులు ప్రభువుగారును తమ ప్రియపుత్రులను చాల కాలము వరకు విడిపోవుచుండుట వలన కొంత మనోభారము కలిగినట్లు వారి ముఖలక్షణములు తెలుపుచుండెను. సోదరీమణులు తమ ప్రియ సోదరుల తాత్కాలిక వియోగ దుఃఖమును భరించజాలక వేడి అశ్రు భారలు విడిచిరి. అరిటికి ౨౫ నిమిషము లుండగా రాణులు మాటలు బండినెక్కిరి ... ఇవ్వబడెను. ప్రతియొకరు తమ వియోగదుఃఖము నాపజాలకుండిరి. దస్తులచే కన్నుల తుడుచుకొనుచుండిరి. సరిగ ఆరుగంటలకు రైలు బండి స్టేషను విడెను. శ్రీ ప్రభువుగారు మోటారు నెక్కివెళ్లిరి.

నిజాంప్రభువు ప్రకటన

నిన్న శ్రీనిజాంప్రభువుగారు క్రిందివిధముగా ప్రకటన జారీ చేసిరి:—.

యువరాజులు పడమటిదిక్కుగా నాంపల్లి స్టేషనులో యెక్కిన యుపన్యాసము ప్రజలను గౌరవించుటకై నిచట యుదహరించెదము:—

నాతోడి ... వారి పోవుచున్న మాపిన విశ్వాసము ... గలదు. దీనిని ... ప్రజలనుప్రముఖులను పండితులను ... సర్వము లకు ... తమ ... కారణమునకు ... దీనిని ... మూడు మాసములు ... వారి ... కొడుకులు ... గడచిపోవునని ... వారు క్షేమముగ నూత్నదేశమునకు మరలివచ్చెదరని నమ్ముచున్నాను.

(రెండవ పేజీ తరువాయి)

చబడ్డవని కా. హరిజన జరిపి తాగిష్టి పకోరను అను మతి కోరెదయుండె. ఇదే ప్రకారం సహకారోద్యమ ప్ర చారకులును, ఇట్టి సందర్భములందు పోలీసు ఆ ఫీసర్లలకు, గష్టీలోని సంబంధములున్నయుండె. కలక్ట. బ్రిటిషు ఇండియాలో అనేకులు జన్మోపకారము క్రింద శిక్షించ బడినవి, ఇచట ఇట్టి పేరు మొకద్దమా లేదు. దీనిచే ఇచట ప్రజలు ప్రభుభక్తి పరాయణులని విదిత మగుచున్నది. కాన ఈగష్టీ అనవసరమని శ్రీరెడ్డిగారు సూచించిరి.

ఎం. నారాయణరావు వకీలుగారు ప్రసంగించుచు ప్రజ లు జీవించదలచినచో ఈ తీర్మానము తప్పక ఆమోదించ వలయుననియు, గష్టీ యోగ్యమైనది గాదుగాన ఇది ఉండ తగినది గాదనియు, గత దినము తను మిత్రుడొకని ఒడిచ ర్లలో అస్పృశ్యులు మన్నగుడారికి వ్యాగి మొగసాలలో ఉంచగ అనుమతి నొసగబడ లేదనియు, నుడివిరి.

ఈ సందర్భమున భోయివేపల్లి వేంకట్రామారావు గారు తాము మిర్యాలగూడెమునండి వచ్చుచున్నపుడు నల్ల గొండలో పోలీసువారు మోటారు ఆపి దేవరకొండ సభలకు వచ్చుచున్నవారి పేర్లు వ్రాసికొనిరనియు, తాము తమ పేరు చెప్పలేదనియు, తెలిపిరి. పండిత శ్రీనివాసరావు శర్మగారు తీర్మానము నామోదించుచు ఈగష్టీలన స్థూలదృష్టియందు న గరియందు బహిరంగ సభల రెసిడెన్సీ ఇలాకాలో జరుప కొనవలసి వచ్చుచున్నదనియు, కనుక ఈ గష్టీని తప్పక రద్దు చేయవలయుననియు, వాక్రుచ్చిరి.

ఈ తీర్మానము హర్షధ్వనులు చెలరేగుచుండ ఆమోదింప బడెను. అంతటితో నాటి మహాసభ సమావేశము సమాప్త మయ్యెను.

రెండవదినము సాయంత్రము

సంఘసంస్కార తీర్మానములపై తీవ్రచర్చ

పత్పర్తి ౨౦ తేది బుధవారము సాయంత్రము ౭-౩౦ గంటలకు మహాసభ సమావేశమయ్యెను. అధ్యక్షులు నిజాం కాలేజి శాస్త్ర ప్రొఫెసర్ పి. జ్యు. ఎం, ఏ, గారు పరిశోధనార్థమై మహాసభ చేయుచున్న కృషి ని ప్రశంసించుచు సభ జయప్రదముగ జరుగగాతి యని కోరుచు పంపిన సందేశమును జదివిరి.

అనంతరము ఎ. పి. నర్సారెడ్డిగారు బాల్యవివాహ నిషేధమును గురించిన ౧౬ తీర్మానమును ప్రతిపాదించుచు ఇట్లు చెప్పిరి:—

బాల్య వివాహము ప్రజల ఆరోగ్యము నైతికము సాంఘిక వ్యాపారములలో నాటిటి దిగజార్చి దు సంఘమునకు నష్టము కలిగెను. ఇట్టి వివాహములను నిషేధించుచు బ్రిటిషు ఇండియా లోను, రెసిడెన్సీ యిలా కాలోను శాసనము చేయబడినది, కాని రెసిడెన్సీ యిలా కాలోని నిజాం యిలాకాలో ఇట్టి శాసన నిషేధము వివా హముల జేయుచున్నారు. ఈ వివాహపద్ధతి వలన హిం దూమతశాస్త్రములకు సంబంధము లేదు, బాలురను చిన్నతనమున వివాహము జరుగుటచే విద్యకు నష్టము కలిగి చున్నది. ప్రభుత్వమువారిట్టి బాల్యవివాహములను నిషేధిం చుచు శాసనము చేయగ మునుపటి ప్రభుత్వము ద్రోహము కలిగించుకొనరాదని యోగ్యులమని చెప్పుకొనెడివార నుచున్నారు; కాని సమాజమును నిషేధింపబడగ వీని యొట్టి స్వంతకై ప్రయత్నము చేయజాలకపోయిరి. బ్రిటిషు ఇండియా సంస్థానములలో బరోడామైసూరు రాష్ట్రములలో ఈ శాసనములలో నుండగ ఈ రాష్ట్రములో జనులలో ప్రచురించుట బుద్ధిహీనత యగును.

దీనిని మహ్బూబ్ నగరము రెడ్డిగారు ఆమోదించుచు బాల్య వివాహము వలన స్త్రీ పురుషులు నరించి పరిణయ మాడుట కవకాశము లేదని తెలిపిరి.

నాయకుగారి ప్రతికూలము

ధర్మవీర వామన నాయకుగారు దీనికి ప్రతికూలముగ మాటలాడుటకై లేవగ సభలో కలకలము మొదలయ్యెను. జోగిపేట ఆంధ్ర మహాసభయందు తాము బాల్య వివా హముల ఖండించుచు తీర్మానము ప్రతిపాదించితి మనియు, అప్పటి నుండి తమ అభిప్రాయమును మార్చుకొనలే దనియు, కాని ప్రభుత్వమువారు బాల్యవివాహములను నిషే ధించుచు శాసనము చేయరాదనియు, ఇట్టి శాసనము గావలె యనిన ప్రజాస్వామ్యమువారు గ్రామములకు వెడలి బాల్య వివా హము చేయకుండ ప్రచారము చేయవలయు ననియు, ఇట్లు చేయుటవలననే చాల లాభము కలదనియు, హరవిలాస శారదాగారి శాసనము వలన లక్షల కొలది బాల్య వివాహ ములు జరిగినవనియు, ఇట్టి శాసనము చేయబడ కుండిన అబాలికలందరికి పరిస్థితుల ననుసరించియే వివాహ మయ్యెడిదనియు, ఏలయన నిర్ణయ తేదినుండి శారదా చట్ట ము అమలునందుంచబడునని ప్రకటింప బడుటచే ప్రజలు శిశు బాలికలను తొందరగ పరిణయముచేసి మరి ధర్మములను రక్షించుకొన దలచిరనియు, ఈచట్టము అమలులో నుంచబడి న సమయమున లాహోరులోనుండగ యెన్నియో బా ల్యవివాహములు జరుగుచుండగ చూచితి మనియు, కనుక ఇట్టి శాసనము నిజాం రాష్ట్రములో ప్రవేశపెట్టిన చాల అ పాయము కలుగుననియు, ఇచట జనన మరణ రిజిష్టరులు లే వనియు, కనుక బాలికల వయస్సు నిర్ధారణ పరచుట సాధ్య ము కాదనియు, అంగీకరించిన పోలీసువారు లంచములు, అజ్ఞాను లను మున్ను తిప్పులు పెట్టుటకు అవకాశము యుండుననియు, ఇట్టి శాసనము చేయుటకై ప్రభుత్వము వారిని కోరుట వివేక వంత మనియు, ఉద్రేకముగ సంభాషించిరి. కాని నాయ కుగారి అభిప్రాయము నామోదించుట కెవ్వరు లేకుండిరి.

కేశవరావుగారి జవాబు

కేశవరావుగారు నాయకుగారికి జవాబిచ్చుటకై లేవ గ సభలో హర్షధ్వనులు చెలరేగెను. బాల్యమునందే వివా హము జరిగిన బాలికలను పంచకమున గ్రహించుకొను శక్తి నుండదనియు, కనుక ఇట్టి వివాహము ప్రమాదముగ నుండ దాయనియు, రావుగారు ప్రశ్నించిరి. శాసన సభ మరి విష యములలో జోక్యము కలిగించుకొన రాదను విషయమునకు జవాబొసగుచు పూర్వమిట్టి జోక్యము కలిగించుకొన బడె ననియు. దాని వలన ప్రజలకు లాభమే కలిగెననియు తెలిపిరి. జననమరణ రిజిస్టరుల వలన బాలికల వయస్సు ప్రతి కేసులో మరుపటి కష్టసాధ్యమనియు, క్రిమినలు (ఫౌజ్దారీ) కేసులలో డాక్టరుల సర్టిఫికేట్లు చూపబడు చున్నవనియు, శారదాచట్టము భయము వలననే అనేక బాల్యవివాహములు జరిగెనని చెప్పుట సహేతుకమైనది గాదనియు, దొంగత నము గూడదని చట్టముచేసిన నేడు చేయదగినంత దోపిడిచేసి గొప్ప నేరములు కొందరు మానకుందురా యనియు, దొంగ తనము మున్నగునవి ప్రజల నైతిక పద్ధతులపై ఆధారపడి యున్నదనియు చెప్పుచు తమ యుపన్యాసమును ముగించిరి. పండిత కేశవరావుగారి ప్రతికూలముగ యెవరైన మాటాడు దురాయని అధ్యక్షులు ప్రశ్నించగ యెవరును లేవలేదు. అనం తరము పులిగిళ్ల వెంకయ్య గుప్తాగారు తీర్మానము నామోదిం చుచు నాయకుగారు పోలీసువారి చర్యలను తీర్మానము ప్రతి కూలముగ మాటాడుటకు కారణముగ తీసికొనిరనియు, ప్రజ లనేకులు శారదాచట్టము నుల్లంఘించుచుండగ ప్రభుత్వము వారట్టి చర్య పుచ్చుకొనకుండిరో పోలీసువారు అక్రమ చర్యలు జరుపుదురనుట కవకాశము లేదనియు, దీనిచే శారదాచట్టము ప్రజల కిబ్బంది కలిగించుటకై చేయబడలేదని విదితమగుచున్నదనియు, బాలికలకు చిన్ననాటనె వివాహ మగుచో నాటి ఉదయము జరిగిన సమావేశములో అంగీక రింపబడిన నిర్బంధ విద్యావిధాన తీర్మానము నుండి బాలిక లెట్లు లాభము పొందగలరనియు, ఏలయన చిన్ననాటనె బాలికలకు పరిణయము చేసినచో వారు తమ భర్తలతో కాలము గడుపుటకు పంపబడుదురనియు తెలుపరచిరి. దీనిని ద్వితీయ ఆంధ్ర మహిళా సభాధ్యక్షురాలగు టి. వరలక్ష్మమ్మగా రామోదించిరి.

తరువాత అధ్యక్షులు ఈ తీర్మానము నామోదించుట కై అవకాశ మొసగి చాల మంది ప్రాయమిచ్చారని యు, మహాసభ కాలము తక్కువగ నుండుటచే ఇట్టి అ వకాశ మిచ్చుటకు వీలులేదనియు, సూచించిరి. తదనంతి రము తీర్మానముపై సవరణలు తీసికొనగ ధర్మవీర వామన నాయకులు సవరణ. మరి యొక పుర్తు. సవరణ సంఘంలో దీర్ఘ హర్షధ్వనుల మధ్య తీర్మానము ఆమోదింపబడెను.

వితంతూద్వాహ చర్చ

పిమ్మట వితంతూద్వాహ శాసనము ప్రతి పత్తమును రమణులలో నుంచవలయునను (౧౭వ తీర్మానము చర్చకు వచ్చెను. ఇది చిత్తు తీర్మాన ములలో లేకుండెను కాని విషయ నిర్ణాయక సభలో యువక ప్రతినిధులు ఈ తీర్మానమును చర్చకు గొనిరావలయునని పట్టుబట్టిరి. అందు వలన నీ తీర్మానము చర్చకు వచ్చెను సురవరము ప్రతాపరెడ్డిగారీ తీర్మానమును ప్రతిపాదించుచు ఇట్లు వాక్రుచ్చిరి:—

"ఈ తీర్మానము ప్రతిపాదించుటకై నన్ను కోరగ నాకిది పీకిపోవునేమోయను సంశయము కలిగెను కాని గత మహాసభయందు యెట్టి యు త్సాహముతో ఐక్యతతో ఈ తీర్మానమామో దింప బడినదో చూడగ నాకిది తప్పక అంగీకరింప బడునను విశ్వాసము కలిగెనది వేదములయందు వితంతూద్వాహము నిషేధింపబడి నట్లేమియు లేదు ఇంతియు కాక పండిత కేశవరావు గారు మన శాసన సభలో ప్రవేశపెట్టిన చిత్తుశాసనము తగు విధముగ నున్నది ఈ శాసనము ప్రతివితం తువు వివాహమాడ వలయునని నిర్బంధించుట లేదు. వివాహము చేసుకొన దలచిన వారట్లు చేయవచ్చును"

సన్మాన సంఘాధ్యక్షులగు పులిజాల రంగ రావుగారు దీని నామోదించుచు పురుషుడు తాను కోరినన్ని వివాహములు చేసికొన వచ్చును గాని వితంతువుకు మాత్రము పునర్వివాహము చేసికొను టకై అనుమతి నొసగుటలేదనియు, హిందూ సం ఘము కాలానుగుణ్యముగ మారుచున్నదనియు శాస్త్రములీ వివాహమునకు ప్రతికూలముగ నున్నను, మహాసభ ఈ తీర్మానము నంగీకరించుట ధర్మమనియు సెలవిచ్చిరి

అనంతరము ధర్మవీర వామన నాయకు గారు ఈ తీర్మానమునకు ప్రతికూలముగ మాటా డుటకై లేచిరి రెడ్డిగారు చదివిన శ్లోకములు వారి భావమున కనుకూలముగ లేవనియు, కనుక తాము సూచించు శ్లోకములను, రెడ్డిగారర్థముచేసి చెప్పవలయు ననియు తెలిపిరి ప్రతాపరెడ్డిగారు నాయకుగారి ఆహ్వాన మంగీకరించిరి కానితమకు సంస్కృతమున ప్రత్యేక పాండిత్యములేదని తెలుపుచు వితంతూ వివాహము నంగీకరించునట్టి శ్లోకముల ను వివరించిరి దానిపై నాయకుగారు తమకుకూడ సంస్కృతములో పాండిత్యము లేదనియు, ఏదైన నొక రోజు శాస్త్రార్థమునకై తాము సిద్ధము... మనియు, కాని ధర్మశాస్త్రములు వితంతూద్వా హము నంగీకరించుట లేదని తమవిశ్వాసమనియు రెడ్డిగారు సూచించిన పరాశర స్మృతి శ్లోకము

"నష్టేమృతే ప్రవ్రజితే క్లీబేచ పతితే పతౌ"

చదివి రెడ్డిగారు చదివినట్లు "పతౌ" కాదనియు, కాని అది "అపతౌ" అనియు, వ్యాకరణ సూత్రము ... చరించుచు "అపతౌ" శబ్దార్థము "భర్త" అని సెలవిచ్చిరి అనగా ఒక స్త్రీ కొరకు నిశ్చయింప బడిన పురుషుడు వివాహము గాకముందే మరణించిన వివాహ మాడ వచ్చునని వము అని చెప్పిరి. రెడ్డిగారు సెలవిచ్చిన ప్ర ... శాస్త్రములయందు వితంతువగుచున్న స్త్రీ శాంతికొరకు పునర్వివాహము చేసికొనుటకై ... సంచిన భర్తకళేబరము వద్ద దుఃఖించు చున్నట్లు ... పరాశర శ్లోకము కలదనియు, కాని ఇది సహేతుకమై

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

చందాల మూలధనము రు ౩ ౬ ౬,౨౦౦
చెల్లింపబడిన మూలధనము రు ౧,౬౮,౧౩,౨౦౦
రిజర్వుడ్ అండు కాంటిన్జెన్సి ఫండు రు ౮౬,౨౦,౦౦౦

హెడ్ ఆఫీసు: బొంబాయి. ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు.—హైద్రాబాదు, సికింద్రాబాదు

కర్రెంటు డిపాజిట్స్:—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీరొక్కముల యం[illegible] వ్రాయ బడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణె[illegible]ందును లెక్కలుంచు కొనవచ్చును.

సేవింగుబ్యాంకు డిపాజిట్స్:—లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలి రొక్కముల యందును ఉండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు ౩½ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం॥నకు నూటికి ౪ రూ వడ్డీ. ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సుడ్ అండు షార్టు డిపాజిట్స్ —

నిలువ బెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచునట్టివైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డి బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్సు: తగిన జమానతుమీద అందరికి తగినవడ్డీ ప్రకారమివ్వ బడును ట్రావెలింగ్ డ్రాఫ్ట్స్ చెక్కు బుక్ (టూరిస్టుల్) చేరు [illegible] హైద్రాబాదు నుండి ముఫత్తా చేయబడును బంగారు కడ్డీలు [illegible] లేక ౫ తులముల బరువు కలవియు చక్రవర్తి [illegible] బిల్లులు [illegible] కలవి అమ్మబడును.

సీల్ కన్నడి ముద్రవేసి పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొన బడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. [illegible]

క్రెసెంటు ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ, బొంబయి.

(పూర్తిగా హిందూదేశపు కంపెని)

[illegible] నిలుపయున్నట్లు తెలుపబడెను 1000 కి సం॥ ౧ కి రు 12 [illegible] పూర్తిగా బోనసు ఇవ్వబడును [illegible] లాభముల (దరఖ) పాలసీలు వగైరాలు గలవు ఇది ప్రత్యేక సదుపాయము

తత్క్షణమే ఏజెంట్లు కావలెను:—ఏజెన్సీ షరత్తుల వివరములకు ఈ దిగువ విలాసమునకు వ్రాయ వలెను

WANTED AGENTS FOR HYDERABAD DN
Both commission and salary allowed to
honest and influential gentlemen

[illegible] బి. ఏ. [illegible], ఏజెంటు పెద్దపల్లి [illegible] సహాయ కార్యదర్శి వరంగల్,

దక్కన్ హేరాయిల్ (రిజిసరు)

ఇది దేశీయపరిశ్రమలలో ప్రథమ శ్రేణినిగన్న తైలమాని, దీని లాభములను గమనించి విశ్వాసపాత్రులగు డాక్టరు న, వైద్యులను ఉన్నతోద్యోగులను, దేశ విదేశ ప్రముఖులును, సర్టిఫికేట్లు నొసంగియున్నారు [illegible] ప్రదర్శనమున స్వర్ణపతకము బహుమానముగ నొసగబడెను ఈ మా నూనె యొక్క జనదివాభివృద్ధిగాంచి ఎందరో దీనిని చేయుటకు ప్రయత్నించిరి ఇంకను చేయుచున్నారు కనుక మానూనె కొనునప్పుడు నకిలీ నూనెలనుండి జాగ్రత్తపడుటకు "దక్కన్ హేరాయిల్" పేరును, ఇరువురు స్త్రీలు గీతల వస్త్రములతో కూర్చుండియున్న పటముగల ట్రేడ్ మార్కును, పరిశీలించవలయును నాలుగు ఔన్సుల సీసా ప్రతిచోట ఖర్చులుగాక ౧౨ అణాలకు లభించును

మేనేజరు దక్కన్ హేరాయిల్ కంపెనీ
పురానా హావేలీ వెనుక హైద్రాబాదు.

మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర [illegible]వులు, ఫొటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును

వేశము
[illegible]

బి. జి. చిమల్‌గీకర్ గౌలీగూడెం పుత్లిబౌలి హైద్రాబాదు

వెలువడినది.   వెల ౩ అణాలు మాత్రమే

గ్రామజనదర్పణము

గ్రంథకర్త
సురవరము ప్రతాపరెడ్డిగారు

పల్లెటూరివారెట్లు వృద్ధికిరాగలరు. వారికి తెలుసుకొనదగిన యంశములన్నియు తేటమాటలతో వ్రాయబడియున్నది. వెల చాల స్వల్పము. ప్రతియాంధ్రుడును వెంటనే తెప్పించుకొనవలెను.

గోలకొండ పత్రికాలయము
తూర్పుబజారు హైద్రాబాదు

గోలకొండ బుక్ షాపు

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక
౨ సంఘోద్ధరణము
౩ పంచముల చరిత్ర
౪ భారతీయ స్త్రీ ధర్మములు

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించు కొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జేజీకంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

కార్మికులకు బాలిక్యూతులు నూటికి రు ౩ లు.

గోలకొండ బుక్‌డిపో
౧౫౧౯, తూర్పుబజారు హైద్రాబాదు (దక్కన్)

రాత్రింబగలు మోటారు టాక్సీలులభించును
కలిం మోటారు టాక్సి
ఫో. న. ౫౫౭ పాంచ్‌మొహల్లా స్టేషను రోడు హైద్రాబాదు

మేలైన ఎలక్ట్రిక్ సామానులు సరసమైన ధరలకు దొరుకు స్థలము:—

ఎం. సత్తెయ్య జనరల్ మర్చంట్

తూర్పుబజారు అంగ్రేజి పోలీసుస్టేషనువద్ద
హైద్రాబాదు (దక్కన్)

వస్తికులందరిచే
విక్రయించబడుచున్నది
ఆతంకనిగ్రహ మాత్రలు

ప్రపంచమందంతటను ప్రసిద్ధిబడసినది. మెదడులంపట, మలబద్ధకము, మానసిక, శారీరకబలహీనత మొదలగునవి దీనిచే పటాపంచలగును.

32 మాత్రలుగల బుడ్డి 1-కి ధర రు. 1.0.0

పూర్తివివరములు గల మా క్యాటలాగు నకై వ్రాయుడు.

ఇనాం! కామశాస్త్రము. ఇనాం!!

ఆతంక నిగ్రహ ఫార్మసి
26, బ్రాడ్వే మద్రాసు.

ఆంధ్ర బుక్కు డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా రూ ౨౨ ౦ ౦
, ఆర్ధ సం॥ చందా ౧౨ ౪ ౦ నెలచందా రూ ౨ ౪ ౦
ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా రూ ౪ ౧ ౦
[illegible] సం॥ చందా ౩ ౦ ౦
హిందూ లా (ధర్మశాస్త్రము) రూ ౩ ౦ ౦
తిరుగుబాటు ఇంగ్లీ నకల రూ ౧ ౦ ౦
ఆత్మకథ మహాత్మాగాంధిగారి జీవితము ౧ ౦ ౦
[illegible] ౦ ౦

మా వద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను [illegible] తెప్పించుకొనువారు [illegible] ముందుగ మనియార్డరు ద్వారా [illegible] పుస్తకముల కొరకు [illegible] వ్రాయవలెను [illegible] ఉండును,

నా. గారీశంకరవర్మ అండుకో
౬౬౬ [illegible], పెద్దగడియారము [illegible]
హైద్రాబాదు దక్కన్

REG NO N 40 2185

గోలకొండపత్రిక
(తూపు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు. ౭-౦-౦
అర్ధ ,,	౩-౮-౦
విడి పత్రిక	౦-౧-౪

Printed and published by J. Ramakrishna Reddy at Golakonda Power Press, Hyderabad, Editor K. Balakrishna Reddy